- కార్యాలయాలకు వచ్చి చెట్ల కింద కూర్చున్న ప్రజలు
- మహిళా ఉద్యోగులకు తప్పని తిప్పలు

# అరకొర సౌకర్యాలతో ప్రభుత్వ కార్యాలయాలు






**నర్సాపూర్, మే 15 (సిరి న్యూస్) :** నియోజకవర్గమైన నర్సాపూర్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు అర కోర సౌకర్యాల తో కొనసాగుతున్నాయి కార్యాల యాలలో మౌలిక వసతులు సరిగ్గా లేక మహిళా ఉద్యోగులు మరియు సిబ్బంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అప్పటి ప్రభుత్వంలో కార్యాలయాలకు సరిగా భవనాలు లేకపోవడంతో పరిపాలన సౌలభ్యం కొరకు ఖాళీగా ఉన్న భవనాలను సర్దుబాటు చేసి కేటాయించడం జరిగింది.. నర్సాపూర్ పట్టణంలో ఉన్న ఎక్సైజ్ ఆఫీస్ ,న్యాయ స్థానం , తహసిల్దార్ కార్యాలయాలు చిన్నవిగా ఉండడంతో టేబుల్స్ కుర్చీలు కంప్యూటర్ రికార్డులు పెట్టడానికి బీరువాలు భవనంలో సర్దుబాటు గాక ఇరుకుగా కూర్చొని కార్యకలాపాలు చేయాల్సి ఉందని అసౌకర్యంగా ఉన్నది వివిధ పనుల మీద వచ్చే ప్రజలకు గంటల తరబడి ఉండాల్సిన పరిస్థితి కూర్చోవడానికి సరిగ్గా కుర్చీలు, సరైన సదుపాయాలు లేకపోవడంతో నియోజకవర్గ నర్సాపూర్ కార్యాలయాల పరిస్థితి ఇలా ఉండడం నర్సాపూర్ అభివృద్ధి ఎలా ఉందో అర్థం అవుతుందని ప్రజలు అనుకుంటున్నారు. మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో చిన్నదిగా ఉండడంతో సిబ్బంది కూర్చోవడానికి కూడా సరిగ్గా సదుపాయం లేదు ప్రతిరోజు రిజిస్ట్రేషన్లు ,రైతులు, రీజినల్ రింగ్ రోడ్ బాధితులు కాలేశ్వరం కాలువ బాధితులు ఇలా ఎంతోమంది కార్యాలయానికి ప్రజలు వివిధ పనుల కోసం వస్తూ ఉంటారు వారికి కూర్చోవడానికి కార్యాలయాలలో వెయిటింగ్ హాల్ లేకపోవడం కార్యాలయం బయట చెట్ల కింద కూర్చునే పరిస్థితి ఉంది సరైన మూత్రశాలలు మౌలిక వసతులు లేకపోవడంతో కార్యాలయాలకు పనుల కోసం వచ్చే ప్రజలు అవస్థలు పడుతున్నారు. అదే విధంగా నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయం ఇంకా అసంపూర్తిగా ఉండడంతో ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కార్యాలయం చిన్నది ఉండడం తొందరగా మున్సిపాలిటీ భవనం ప్రారంభించాలని కోరుతున్నారు ఉస్మానియా యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలకు సొంత భవనం లేక గత తొమ్మిది సంవత్సరాల నుండి అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు ఎలా కార్యాలయాలు అరకోర వసతులతో ఉన్నాయి అధికారులు రాజకీయ నాయకులు చొరవ తీసుకుని నర్సాపూర్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు తొందరగా కొత్త భవనాలను మంజూరు చేసి నిర్మాణాలు కొనసాగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు..

# ఆధునిక వసతులతో మోడల్ పోలీస్‌స్టేషన్లు

- రూ. 3కోట్ల 50 లక్షలతో బొల్లారం పోలీస్‌స్టేషన్
- రూ. 2కోట్ల 50 లక్షలతో గుమ్మడిదల పోలీస్‌స్టేషన్
- నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పటాన్ చెరు, జూన్ 15 (సిరి న్యూస్) :** ఆధునిక వసతులతో పటాన్ చెరు నియోజకవర్గంలో మోడల్ పోలీస్ స్టేషన్లు నిర్మిస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం నాడు ఆయన బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 248 లో ఒక ఎకరా స్థలంలో హెట్రో లేబరేటరీస్ సౌజన్యంతో మూడు కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన మోడల్ పోలీస్ స్టేషన్ పనులకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఐజి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఎస్పీ పరితోష్ సంతోష్ కుమార్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ ఇండియా గా పేరొందిన పటాన్ చెరువు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. మండల కేంద్రమైన గుమ్మడిదల లోను హెట్రో లేబరేటరీస్ సౌజన్యంతో రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అమీన్పూర్, పటాన్ చెరువు, కొల్లూరు, పోలీస్ స్టేషన్లను పునర్నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతో పూర్తి స్థాయి వసతులతో వీటిని నిర్మిస్తున్నామని తెలిపారు. నిరు పేద, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు నివసించే పటాన్ చెరువు నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలతో పాటు సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. పటాన్ చెరువు నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న హెట్రో లేబరేటరీస్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, పటాన్ చెరువు డిఎస్పి ప్రభాకర్, హెట్రో లేబరేటరీస్ డైరెక్టర్ జి. మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రవి బాబు, సిఐలు వినాయక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, స్వామి గౌడ్, నరేష్, నయిమొద్దీన్, లాలు నాయక్, బొల్లారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, చంద్రా రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.